సాక్షి నారాయణపేట

గురువారం । 6 । జూన్ । 2024



ఉల్లి వ్యాపారం జోరు

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డులో బుధవారం ఉల్లి వ్యాపారం సాగింది.

వివరాలు 10లో ▸



..ప్లాస్టిక్ నిషేధం

ఫతేపూర్ మైసమ్మ అడవిలో ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు డీఎఫ్ఓ తెలిపారు.

వివరాలు 10లో ▸

గరిష్ఠం/కనిష్ఠం 36.6 /22.2

వాతావరణం

ఎండ తీవ్రత కాస్త తగ్గుతుంది. అప్పుడప్పుడు ఆకాశం మేఘావృతం అవుతుంది. ఓ మోస్తరు వర్షం కురవచ్చు.

న్యూస్‌రీల్

రేపు జిల్లా వ్యవసాయ అధికారితో 'సాక్షి' ఫోన్ ఇన్



జాన్‌సుధాకర్, జిల్లా వ్యవసాయాధికారి

వానాకాలం సీజన్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయాధికారి జాన్‌సుధాకర్‌తో గురువారం 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఏ సమయంలో ఎలాంటి పంటలు సాగు చేయాలి.. విత్తనాల ఎంపిక.. తదితర సాగుకు సంబంధించిన అంశాలపై రైతులు తమ సందేహాలను ఫోన్ ద్వారా అడిగి నివృత్తి చేసుకోవచ్చు.

తేదీ : 07-06-2024

సమయం : శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు

సంప్రదించాల్సిన సెల్ నంబర్ : 6303617267

వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి



నారాయణపేట రూరల్: జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీలలో వైద్యాధికారులు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని డీఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్లు, సూపర్‌వైజర్లకు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్లు వందశాతం పూర్తి చేయాలని, ప్రతీ ఆస్పత్రిలో 4, 5వ చెక్ అప్‌లను జరిగి సురక్షిత ప్రసవాలను చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిజరిన్ కాకుండా నార్మల్ డెలవరీలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎన్‌సీడీ కార్యక్రమంలో హెచ్‌టీఎన్, డీఎం స్క్రీనింగ్‌లో వందశాతం ఉండి ఆన్‌లైన్‌లో పొందుపరిచే విధంగా సిబ్బందికి సూచించాలన్నారు. పిల్లలకు ఓ డోస్, బీసీజీ, హెల్‌బీ, పోలియో వందశాతం ఉండేలా చూడాలన్నారు. టీబీ నోటిఫికేషన్ పెంచి టీబీ రహిత జిల్లాగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వర్షాకాలం ప్రారంభంతో సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన అవగాహన కల్పించాలన్నారు. మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వ్యాధులకు కారణాలను తెలియచేసి నివారణ చర్యలను సూచించాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్త 20 కుటుంబాలను సర్వే చేసే విధంగా చూడాలని, పివర్, డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డాక్టర్లు శైలజ, సాయిరాం, రాఘవేందర్‌రెడ్డి, బాలాజీరావు, బిక్షపతి శ్రీధర్ పాల్గొన్నారు.

మొక్కజొన్న క్వింటాలు రూ.2,381

జడ్చర్ల: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మొక్కజొన్న గరిష్ఠంగా రూ.2,381, కనిష్ఠంగా రూ.1,200 ధరలు లభించాయి. అదేవిధంగా వేరుశనగ గరిష్ఠంగా రూ.5,914, కనిష్ఠంగా రూ.3,809, జొన్నలు గరిష్ఠంగా రూ.3,570, కనిష్ఠంగా రూ.3,000, ఆర్‌ఎన్‌ఆర్ రూ.2,465 ధర వచ్చింది.

పోస్టుమార్టం..!

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రధాన పార్టీల్లో అంతర్మథనం

ఎక్కడెక్కడ ఏ పార్టీ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయి.. ఏయే సామాజిక వర్గాలు ఎటువైపు మొగ్గు చూపాయి.. ఇక్కడ ఎందుకు తగ్గాయి.. ఎవరిదీ తప్పిదం.. ఇందుకు ఎవరెవరు కారణం.. అని ప్రధాన పార్టీల నేతలు లోక్‌సభ ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రధానంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో ఓటమి.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఆయా నియోజకవర్గాల్లో ఓటు బ్యాంక్ తగ్గడంపై కాంగ్రెస్ పెద్దలు సీరియస్‌గా తీసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ లోక్‌సభలో ఓటమి పాలు కావడమా.. ఈ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్నింటా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నా..ఇదేమి ఫలితం అంటూ వారు విస్మయం వ్యక్తం చేసినట్లు సమాచారం. చల్లా వంశీచంద్‌రెడ్డి ఓటమికి కారణాలు, ఎవరెవరు సహకరించలేదు.. ఎక్కడెక్కడ లోటుపాట్లు జరిగాయో పూర్తిస్థాయిలో ఆరా తీసి నివేదిక ఇవ్వాలని ఓ కీలకనేతకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. అదేవిధంగా సిట్టింగ్ స్థానాల్లో పరాజయంతో మూడో స్థానంలో నిలవడంపై బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నిరాశ అలుముకోగా.. ఫలితాలపై గులాబీ బాస్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. మరోవైపు గెలుపొందినా.. ఏయే ప్రాంతాల్లో ఎన్ని ఓట్లు వచ్చాయి.. ఎక్కడ పెరిగాయి.. ఎక్కడ తగ్గాయని బీజేపీ పెద్దలు విశ్లేషణలో మునిగారు.

- సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్ /సాక్షి నాగర్‌కర్నూల్

- మహబూబ్‌నగర్‌లో ఓటమిని జీర్ణించుకోని కాంగ్రెస్ పెద్దలు
- సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్‌లో ఓటమా?
- అందరూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే.. అయినా ఇదేమి ఫలితమని విస్మయం
- ఐదు నెలల్లోనే తారుమారుపై అధిష్టానం ఆరా.. కీలకనేతకు అంచనా బాధ్యతలు
- పాలమూరుతో పాటు నాగర్‌కర్నూల్‌లో 3వ స్థానంలో నిలిచిన 'కారు'
- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నిరాశ.. ఫలితాలపై గులాబీ బాస్ ఆరా
- గెలిచినా.. ప్రాంతాల వారీగా ఓట్ల హెచ్చుతగ్గులపై బీజేపీ నేతల విశ్లేషణ



కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఓటు బ్యాంకు తగ్గిందిలా..

మహబూబ్‌నగర్ లోక్‌సభ పరిధిలో 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 6,11,574 ఓట్లు రాగా.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థికి 5,01,147 ఓట్లు పోలయ్యాయి. ఈ లెక్కన 1,10,427 ఓట్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 1,12,952 ఓట్లు రాగా.. ఈ ఎన్నికల్లో 5,06,696 ఓట్లు వచ్చాయి. అంటే 3,93,744 ఓట్లు పెరిగినట్లు తెలుస్తోంది. మొత్తానికి బీజేపీకి గణనీయంగా ఓట్ల శాతంగా పెరిగింది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు 5,11,077 ఓట్లు పోల్ కాగా.. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి 1,55,293 ఓట్లు వచ్చాయి. అంటే 3,55,784 ఓట్లు తగ్గినట్లు స్పష్టమవుతోంది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 6,39,628 ఓట్లు పోల్ కాగా.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి మల్లురవికి 4,59,259 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 1,16,422 ఓట్లు రాగా.. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు 3,64,898 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా బీఆర్‌ఎస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 5,34,421 ఓట్లు రాగా.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కు 3,19,216 ఓట్లు వచ్చాయి. ఈ పార్లమెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి ఎంపీగా గెలుపొందారు. అయితే ఈ పార్లమెంట్ పరిధిలో బీజేపీ బాగా పుంజుకున్నట్లు స్పష్టమవుతోంది.

కొడంగల్‌పై ముందస్తు దృష్టితో..

కొడంగల్‌లో అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి పరిస్థితులు తారుమారైనట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌కు 1,07,429 ఓట్లు రాగా.. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థికి 84,414 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే 23,015 ఓట్లు తగ్గాయి. ఇదే సమయంలో బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 3,988 ఓట్లు రాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో 62,560 ఓట్లు వచ్చాయి. అంటే 58,572 ఓట్లు పెరగగా.. ఆ పార్టీకి ఓట్ల శాతం గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. కొడంగల్‌లో కాంగ్రెస్‌కు 21,854 ఓట్ల ఆధిక్యత లభించినా.. బీజేపీ అక్కడ పోటాపోటీగా ఓట్లు సాధించింది. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ కొడంగల్‌లో పరిస్థితులు ముందస్తుగానే అంచనా వేసి ముందుకు సాగారు. అక్కడ ఓట్లలో పెద్దగా తేడా రాకపోవడంతో పాటు నారాయణపేట, మక్తల్, మహబూబ్‌నగర్, దేవరకద్రలో ఆధిక్యత లభించడంతో ఆమెను విజయం వరించినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాల వారీగా ఓట్లు ఇలా..

అసెంబ్లీ 2023 | పార్లమెంట్ 2024

	కొడంగల్	నారాయణపేట	మహబూబ్‌నగర్	జడ్చర్ల	దేవరకద్ర	మక్తల్	షాద్‌నగర్
కాంగ్రెస్ (అసెంబ్లీ 2023)	1,07,429	84,708	87,227	90,865	88,551	74,917	77,817
కాంగ్రెస్ (పార్లమెంట్ 2024)	84,414	57,162	73,994	68,833	70,728	69,916	76,100
బీజేపీ (అసెంబ్లీ 2023)	3,988	1,50,78	19,919	7,312	13,164	45,455	8,164
బీజేపీ (పార్లమెంట్ 2024)	62,560	76,994	80,874	66,640	72,538	78,994	68,096
బీఆర్‌ఎస్ (అసెంబ్లీ 2023)	74,897	76,757	68,489	75,694	87,159	57,392	70,689
బీఆర్‌ఎస్ (పార్లమెంట్ 2024)	16,958	20,766	13,087	27,515	27,934	17,365	31,668

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాల వారీగా ఓట్లు ఇలా..

అసెంబ్లీ 2023 | పార్లమెంట్ 2024

	నాగర్‌కర్నూల్	అచ్చంపేట	కల్వకుర్తి	కొల్లాపూర్	వనపర్తి	అలంపూర్	గద్వాల
కాంగ్రెస్ (అసెంబ్లీ 2023)	86,198	1,13,761	75,858	91,853	1,07,115	73,483	87,061
కాంగ్రెస్ (పార్లమెంట్ 2024)	54,047	77,870	63,720	77,380	67,214	59,790	59,238
బీజేపీ (అసెంబ్లీ 2023)	పోటీలేదు	1,171	70,448	20,006	9,185	4,711	7,513
బీజేపీ (పార్లమెంట్ 2024)	51,482	33,828	51,177	31,502	62,987	55,053	78,869
బీఆర్‌ఎస్ (అసెంబ్లీ 2023)	81,110	64,661	42,847	62,872	81,795	1,04,060	94,097
బీఆర్‌ఎస్ (పార్లమెంట్ 2024)	46,771	40,006	51,893	38,291	43,542	53,466	45,247

5 నెలల్లోనే తారుమారు.. కాంగ్రెస్‌లో అంతర్మథనం

ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 14 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. నాగర్‌కర్నూల్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా.. లోక్‌సభ ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి గెలుపొందారు. మహబూబ్‌నగర్‌లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి 4,500 స్వల్ప ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ చేతిలో ఓటమి పాలయ్యారు. మహబూబ్‌నగర్‌లో ఏడు అసెంబ్లీ స్థానాల్లో అన్నింటా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే ఉన్నారు. అంతేకాకుండా సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఇలాకా ఉమ్మడి మహబూబ్‌నగర్.. అందులోనూ ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ అసెంబ్లీ ఈ పార్లమెంట్ పరిధిలోనే ఉంది. దీంతో చల్లా ఓటమిని కాంగ్రెస్ అధిష్టానం జీర్ణించుకోలేకపోతోంది. అధికారంలోకి వచ్చి ఐదు నెలల్లోనే సీఎం రేవంత్ పాలమూరుపై ప్రత్యేక దృష్టి సారించి కొడంగల్–నారాయణపేట–మక్తల్ ఎత్తిపోతలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పాటు కొడంగల్ అభివృద్ధికి వేలాది కోట్లు మంజూరు చేశారు. చల్లా గెలుపు కోసం సుమారు పది పర్యాయాలు జిల్లాలో పర్యటించారు. అయినా ఐదు నెలల్లోనే పరిస్థితులు తారుమారు కావడంపై ఆ పార్టీలో అంతర్మథనం మొదలైనట్లు తెలుస్తోంది.

కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం



నారాయణపేట రూరల్: ఎన్నికలు పూర్తికావడంతో రాజకీయాలను పక్కనపెట్టి కలిసి పని చేసి జిల్లాను అభివృద్ధి చేసుకుందామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీ.శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు కే.రతంగపాండురెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించి మహబూబ్‌నగర్‌లో కమల వికాసానికి తోడ్పాటును అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, అంతే నమ్మకంతో ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను క్షేత్ర స్థాయిలో అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా బీజేపీని ఓడించాలని సీఎం రేవంత్‌రెడ్డి పలు మార్లు ఉమ్మడి జిల్లాలో పర్యటించారని, శక్తియుక్తులను ఉపయోగించిన ప్రజలు డీకే అరుణను ఆశీర్వదించారని అన్నారు. ఓటమిని మనుసులో పెట్టుకుని రేవంత్‌రెడ్డి జిల్లా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, కక్ష సాధింపులు చేయకుండా అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే ఎన్నో పెండింగ్ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. జీఓ 69, కృష్ణ–వికారాబాద్ రైల్వే లైన్, సైనిక్‌స్కూల్‌తో పాటు వెనకబడిన ప్రాంతమైన నారాయణపేటకు పరిశ్రమల ఏర్పాటుకు కలిసిరావాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీఏకు మెజార్టీ తగ్గిన ముచ్చటగా మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేసి మోది హ్యాట్రిక్ ప్రధానిగా చరిత్ర సృష్టిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సమావేశంలో రఘురామయ్యగౌడ్, సాయిబన్న, లక్ష్మి, రఘుపాల్, వెంకట్రాములు, రఘువీర్‌యాదవ్ పాల్గొన్నారు.

షీ టీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట రూరల్: మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయాన్ని తెలుసుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. మే నెలలో ఐదు ఫిర్యాదులపై రెండు కేసులు పెట్టినట్లు తెలిపారు. మిగితావి కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాలన్నారు. 15చోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు జిల్లాలో 60 హాట్ స్పాట్లుగా గుర్తించినట్లు తెలిపారు. అదే విధంగా సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుండటంతో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వారికి సెల్ ఫోన్ ఇవ్వవద్దని, అనవసరమైన లింకులు మొబైల్‌కు వస్తే ఓపెన్ చేయరాదన్నారు.ఎక్కడైన అనుమానం వస్తే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 193కుగాని డయల్ 100, 112లకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం




జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా జడ్జి అబ్దుల్ రఫీ

నారాయణపేట: పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను దత్తత తీసుకొని పెంచి పోషించాలని, వాతావరణాన్ని పరిరక్షించాలని జిల్లా జడ్జి ఎండి అబ్దుల్ రఫీ అన్నారు. జిల్లా కోర్టు ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా కోర్టును కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా సత్య నారాయణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కోర్టు ఆవరణలో దాదాపు 50 పూలు, పండ్ల చెట్లను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ భవిష్యత్తులో మొక్కలు నాటి పెంచితేనే వాతావరణం పరిపుష్టంగా ఉండి మన జీవన ఆయు ప్రమాణాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు, శ్రేణి న్యాయమూర్తులు యూమార్, జకియా ఉమర్ సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్‌తోపాటు రఘువీర్ యాదవ్, అబ్దుల్ సలీం, ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంచాలి..

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు మహిళా సాధికారత కేంద్రం వద్ద మొక్కలు నాటి మాట్లాడారు. 1973 నుంచి జూన్ 5న ప్రతి ఏటా ప్రపంచ పర్యావరణ దినం విశ్వవ్యాప్తంగా జరుపుకొంటున్నారు. ఈసారి భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు స్థితిస్థాపకత, థీమ్‌తో పర్యావరణ పరిరక్షణకు ప్రపంచ దేశాలన్నీ కలసికట్టుగా ప్రయత్నించాలని పిలుపునిచ్చింది. గ్రీన్ లైఫ్ స్టైల్‌ను అలవర్చుకోవడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రతల కోసం చర్యలు తీసుకోవాలని, భావితరలకు స్వచ్ఛమైన వాతావరణం అందిద్దామన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారికత కో ఆర్డినేటర్ నరసింహా, సిబ్బంది అనిత, విజయ్, నరసింహా,రేణుక, స్వప్న, శ్రావణి, భారతి పాల్గోన్నారు.



మొక్క నాటి నీరు పడుతున్న డీడబ్ల్యూఓ నర్సింహారావు

నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే



సమావేశంలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణికారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ అక్రమ బంధం వల్లే బీజేపీ గెలిచిందని, కానీ, పాలమూరులో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణికారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గౌరవిస్తున్నట్లు చెప్పారు. నా గెలుపు కోసం జనవరి 31న పాలమూరు న్యాయయాత్ర ప్రారంభించినప్పటి నుంచి ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు కష్టపడి పనిచేసినా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతోపాటు సీఎం, ఆరుగురు ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, వివిధ హోదాల చైర్మన్లు, సోషల్ మీడియా కార్యకర్తలు, నాకు ఓట్లు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా అన్నారు. ఎన్నికల్లో గెలవకపోయినా.. నా శక్తిమేరకు వీలైనంత వరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, టీపీసీసీ అధికార ప్రతినిధులు హర్షవర్ధన్‌రెడ్డి, జహీర్ అఖ్తర్, నాయకులు శివకుమార్‌రెడ్డి, ఎన్పీ వెంకటేశ్, బెనహర్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీలోనే సురక్షిత ప్రయాణం

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం క్షేమం, సురక్షితమని రీజినల్ మేనేజర్ వి.శ్రీదేవి అన్నారు. గత దసరా పండుగ సందర్భంగా లక్కీడిప్‌లో విజేతలుగా నిలిచిన వారికి బుధవారం జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆర్‌ఎం చెక్కులు అందజేశారు. లక్కీడిప్‌లో బి.భార్గవి, టి.శశికళ, భాగ్యలక్ష్మి, కావేరి, రాబియబేగం, నీలయ్యశెట్టి, వెంకటస్వామి, వల్లపుదాసు వినోద్‌గౌడ్, నవీన్‌కుమార్‌రెడ్డి, కల్యాణ్ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆర్‌ఎం మాట్లాడుతూ పండుగ రోజుల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారి కోసం ప్రత్యేక లక్కీడిప్ నిర్వహించి బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్లు శ్యామల, లక్ష్మీదుర్గ, డిపో మేనేజర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

హిందీ పరీక్షకు 21మంది గైర్హాజరు

నారాయణపేట రూరల్: పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా బుధవారం రెండవరోజు హిందీ పరీక్ష జరిగింది. శ్రీసాయి స్కూల్‌లో 8మందికి ఇద్దరు, గరల్స్ స్కూల్‌లో 17మందికి ఇద్దరు మాత్రమే హాజరయ్యారు. మొత్తానికి 25మందికి నాలుగురు పరీక్ష రాయగా 21మంది గైర్హాజరు అయ్యారు. 16శాతం హాజరు నమోదైంది. డీఈఓ ఎండీ అబ్దుల్ ఘని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.



రిషి విద్యాసంస్థలు, మహబూబ్‌నగర్
మెడికల్ కాలేజీలలో సీట్లు సాధించిన విద్యార్థులు 650
రిషి మెడికల్ & ఐఐటి అకాడమి
బాయమ్మతోట, మహబూబ్‌నగర్. ఫోన్ : 9505270834, 9640958078, 9121721963
NEET-2024 ఫలితాలలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఒకే క్యాంపస్ నుండి 165+ మెడికల్ సీట్లను సాధించి
తల్లిదండ్రులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం.. డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను నిజం చేశాం..
K. ANANYA HT NO. 240410206433 627
E.MOUNIKA HT NO. 240410529040 621
MD. SAFWAN SAAD HT NO. 240410375242 610
A.SANTHOSH KUMAR HT NO. 240410467242 600
డాక్టర్ అవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి ఒక్క విద్యార్థి
కలను సాకారం చేస్తుంది రిషి... ఉత్తమ ర్యాంకులతో తల్లిదండ్రుల ఖుషి
599 PURENDHAR M
593 MD UMAR
588 SREEJA CHINNI
581 VISHAL NAIK N
576 SANIA BEGUM (GAFFAR)
572 SAI KEERTHANA M
566 HARINATH REDDY T
565 HARSHITHA REDDY P
563 ZOHA FAZAL KHAN
562 KARUNA SRI G
562 ARNAV VASISTA K
561 MD FAISAL MERAJ
557 OORJA DAVEY
556 VAISHNAVI A
552 SINDHU PRIYADARSHINI T
552 KANCHI GUPTA
550 DANIYA NAZISH
548 SREEJA K
547 SYEDA TAHURA NAAZ
545 HIMABINDHU T
544 UMAIMA SHOUKAT
543 AMATH UR RAHMAN FOUZAN
542 KAUSER NAAJ
541 GANESH T
541 NIKITH R
539 KRANTHI KIRAN REDDY B
537 BRUHATHI G
536 KRISHNA KANTH K
535 SAI PRIYA B
533 MD SOHAIL
533 SHIWANI M
532 PARIPURNA S
531 MANJUNATH GOUD G
529 JEEVAN SANDESH M
529 SREEJA P
529 NAMRATHA T
529 YASHASHWI P
526 HARIKA M
526 SRAVYA SREE M
525 SUMEDHAA CHANDRAA G
524 SAI SREESHMA G
524 VINUTHNA G
521 SNEHALATHA D
519 PRASHANTHI
518 VINOOTHNA K
517 YUKTHA S
517 DINESH K
516 GAYATHRI K
515 AYESHA MEHWISH
508 SHRAVAN SANDESH M
503 HEMANTH KUMAR P
503 AKHILA L
502 NIKITHA REDDY B
502 PREMALATHA A
500 SHRAVANI P
496 RAHUL SAI M
494 VIKAS K
494 MEGHANA R
493 SRAVANTHI B
493 ZUFISHAN NAAZ
493 JYOTHIKA K
489 SIRI D
489 MANASWINI K
489 LAKSHMI CHARANYA U
488 DHARMA RAJ G
488 YASHASWINI P
488 KEERTHI N
487 SHAIK DILSHA MADIN
487 TABIBA NAAZ
486 HUMAIMA TASKEEN
486 AKHILA G
485 RUSHI TEJA GOUD N
485 ANITHA B
483 SOBIA ZAREEN
483 SHETTY SIRI G
482 AYESHA SUMAIYA
479 KRISHNA K
476 TEJASWINI G (ASHAPPA)
475 SABA SULTHANA
475 KAUSHIK A
471 ANKITHA REDDY B
468 VARSHINI P
468 LEMMU TEJA S
468 MOHAMMED MUJAHEED
467 NAVEEN D
467 PAVITHRA REDDY K
467 HAZEERA BANU
467 SAMRA MAHREEN
466 ANIL KUMAR YADAV B
465 MANJULA S
464 HARSHITHA Y
462 AKSHITHA B
461 PREETHI K
459 NAVEEN K
459 PRATHYSHA A
459 POOJITHA B
456 SRAVYA V
456 SRAVAN KUMAR P
455 AMRUTA DEWAR
454 PALLAVI P
454 AHMEDI BEGUM
454 SINDHU K
453 SAI VEEKSHITHA G
453 MEGHANA N
453 SHIVA SHANKAR D
452 SRUJANA D
451 AKHILA K
450 RAHINI K
447 CHARITHA H 240410863820
445 RANI G 240411748115
444 SUMMAYA ARSHEEN 240410179410
444 POOJA M 240410381452
443 KHANSA FATHIMA 240410173032
443 SRAVANTHI G
442 ABHINAYA B
442 SATHVIKA J
442 SREEVANI K
441 SAI SUCHARITHA K
440 SRUTHI M
439 AAKIFA ANAM FATHIMA
439 SHAILU SREE A
436 SHEETAL JOSHI YADAV P
436 SRAVANTHI G
436 DHANUSRI D
435 SAMEER
435 SUBRAMANYAM G
434 SRAVANI M
434 SRUTHI B
432 BHAGYALAKSHMI D
431 SWATHI U
431 MEGHA K
430 HARSHINI CH
430 MOUNIKA A
427 VISHNU VARDHAN K
426 SREEJA P
426 SOWMYA SREE S
426 SRIVARSHA B
425 DIVYA SRI N
425 UDEEP KUMAR G
425 SIDDIQA NOUSHEEN
425 AKHILA R
424 MUNAZZA TAUHEED
423 GOUTHAM CHARY S
423 ASHA DEVI K
422 SWATHI V
422 SANIYA BEGUM
422 ZEBA ZAREEN
421 AQSA SIRAJ
421 FARIHA SAREEN
421 RUMAISA MAHEK
420 SRUJANA P
420 NAGAVENI K
420 SPANDANA B
419 ARSHIYA
418 AISHWARYA S
418 SRILAXMI K
417 TEJASWINI A
417 DINESH NAIDU B
417 HARSHITHA M
416 HASINI J
416 GAYATHRI D
వరుసగా 9 సం॥ల నుండి NEET ద్వారా సాధించిన MBBS సీట్లు
2016 14
2017 18
2018 22
2019 30
2020 47
2021 93
2022 100
2023 109
2024 165+
నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ 3rd బ్యాచ్ ప్రారంభం 10-6-2024
ఐఐటి లాంగ్‌టర్మ్ కోచింగ్ ప్రారంభం 20-6-2024
మెడికల్ ప్రోగ్రామ్ ప్రత్యేకతలు
నీట్ ర్యాంక్ ధ్యేయంగా నీట్ సూపర్ R-40 ప్రోగ్రామ్
కఠినమైన ఫిజిక్స్ కోసం స్పెషల్ ఫోకస్
టాప్ ర్యాంకులు సాధింపజేసిన నిష్ణాతులైన ఫ్యాకల్టీచే శిక్షణ
ఇంటర్‌తో పాటే సమాంతరంగా నీట్ శిక్షణ
క్లాసులో బోధించే అధ్యాపకుల పర్యవేక్షణలో స్టడీఅవర్స్
ABOVE 600 MARKS 04
ABOVE 500 MARKS 59
ABOVE 450 MARKS 112


రాష్ట్రానికి 4 కేంద్ర మంత్రి పదవులు!

ఎన్డీఏలో కీలకంగా మారిన టీడీపీ | **కీలక శాఖలు కోరుతున్న చంద్రబాబు** | **జనసేన, ఏపీ బీజేపీ నేతలకూ చాన్స్**

సాక్షి, అమరావతి: మారిన రాజకీయ పరిణామాలతో కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి సముచిత ప్రాధాన్యం దక్కనుంది. ఎన్డీఏలో టీడీపీ మద్దతు కీలకం కావడంతో జాతీయ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించే అవకాశం లభించింది. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును ఎన్డీఏ కన్వీనర్‌గా నియమించేందుకు బీజేపీ సుముఖంగా ఉన్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. బీజేపీ పెద్దల ప్రతిపాదనపై చంద్రబాబు ఇంకా నిర్ణయం తీసుకోలేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి చంద్రబాబు హాజరు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. చంద్రబాబుకు ఎన్డీఏ కన్వీనర్‌గా అవకాశం వచ్చినా, రాకపోయినా టీడీపీ మద్దతు కీలకంగా మారినట్లు స్పష్టమవుతోంది. ఇకపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల్లో టీడీపీ మాట చెల్లుబాటవుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. తాజా రాజకీయ ముఖచిత్రం నేపథ్యంలో కేంద్రంలో తమకు ప్రాధాన్యత కలిగిన మంత్రిత్వ శాఖలు కేటాయించాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరుతున్నట్లు సమాచారం. ఏపీ నుంచి నలుగురు లేదా ఐదుగురికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. టీడీపీ నుంచి కనీసం ఇద్దరు ముగ్గురికి అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. ఏపీ బీజేపీ, జనసేన నుంచి ఒక్కరికైనా ఛాన్స్ ఉండవచ్చనే భావిస్తున్నారు. టీడీపీ తరఫున గెలిచిన ఎంపీల్లో కింజరపు రామ్మోహన్‌నాయుడి పేరు కేంద్ర మంత్రి పదవికి గట్టిగా వినిపిస్తోంది. అమలాపురం ఎంపీగా గెలిచిన గంటి హరీష్ మాథూర్, నెల్లూరు నుంచి గెలిచిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాపట్ల నుంచి గెలిచిన టి.కృష్ణప్రసాద్ పేర్లు కూడా కేంద్ర మంత్రి పదవుల రేసులో వినిపిస్తున్నాయి. బీజేపీ తరఫున గెలిచిన సీఎం రమేష్, దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర మంత్రివర్గంలో స్థానం కోసం పోటీ పడుతున్నారు. సీఎం రమేష్ అటు బీజేపీ పెద్దలకు, ఇటు చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా ఉండే వ్యక్తి కావడంతో ఆయనకు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. జనసేన నుంచి గెలిచిన ఇద్దరు ఎంపీల్లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి మంత్రి పదవి కోసం గట్టి లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జల్ శక్తి, రవాణా, వ్యవసాయం, ఆరోగ్య మంత్రిత్వ శాఖలను చంద్రబాబు అడుగుతున్నట్లు చెబుతున్నారు. లోక్‌సభ స్పీకర్ లాంటి కీలక పదవులను కూడా టీడీపీ ఆశిస్తున్నట్లు పేర్కొంటున్నారు. రెండు రోజుల్లో దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఇలాంటి పోరు ఇదే తొలిసారి

కూటమి సమష్టి కృషితో ఎన్నికల్లో విజయం: చంద్రబాబు



సాక్షి, అమరావతి: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చెప్పారు. కూటమి నేతలు, కార్యకర్తల సమష్టి కృషి వల్లే ఈ విజయం దక్కిందన్నారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఇచ్చింది అధికారం మాత్రమే కాదని, ఒక ఉన్నతమైన బాధ్యత అప్పగించారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని రంగాలు, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ వైఎస్ జగన్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదని, దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలే శాశ్వతమన్నారు. ఈ తీర్పుతో రాష్ట్రంలో అందరికీ స్వాతంత్య్రం వచ్చిందన్నారు. ఇంత చరిత్రాత్మక ఎన్నికలను తన జీవితంలో చూడలేదని వ్యాఖ్యానించారు. విదేశాల్లో ఉండే వ్యక్తులు రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని వచ్చి మరీ ఓటు వేశారన్నారు. టీడీపీ, ఏపీ చరిత్రలో ఈ విజయం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదన్నారు. టీడీపీని స్థాపించినప్పుడు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో 200 సీట్లు వచ్చాయని, 1994లో ప్రతిపక్షానికి కొన్ని చోట్ల డిపాజిట్లు కూడా రాలేదని, వాటన్నింటినీ అధిగమించి ఇప్పుడు ఇంత విజయం చేకూరడానికి ప్రజలు అనుభవించిన బాధలే కారణమన్నారు. ఈ ఎన్నికల్లో కూటమికి 55.38 శాతం ఓట్లు లభించగా ఇందులో టీడీపీకి 45.60 శాతం ఓట్లు వచ్చాయని చంద్రబాబు చెప్పారు. వైఎస్సార్‌సీపీకి 39.37 శాతం ఓట్లు దక్కాయన్నారు. గతంలో కుప్పం, సిద్దిపేట మెజారిటీల్లో పోటీ పడేవని, ఇప్పుడు గాజువాక, భీమిలి, మంగళగిరిలో 90 వేల మెజారిటీలు దాటాయన్నారు.

పాలకులు కాదు సేవకులం

తాము పాలకులం అని కాకుండా సేవకులం అనే నినాదానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. సూపర్ 6, ప్రజాగళం మేనిఫెస్టో అంశాలు ప్రజల్లోకి బాగా వెళ్లాయని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి కూటమికి బీజం వేసినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీలో తనను, తన కుటుంబ సభ్యులను అవమానించారని, కౌరవసభలో ఉండబోనని నాడు చెప్పానన్నారు. గౌరవ సభగా మార్చిన తర్వాతే మళ్లీ సభకు వస్తానని చెప్పానని, తన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారని తెలిపారు. తాము జాతీయ స్థాయిలో ఎన్డీయేతోనే ఉన్నామని, ఉంటామన్నారు. ఏమైనా మార్పు ఉంటే చెబుతానన్నారు.

తెలంగాణ గవర్నర్‌తో చంద్రబాబు భేటీ

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధానిలో బుధవారం ఎన్డీఏ పక్ష నేతల సమావేశం సందర్భంగా తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణను శబరి బ్లాక్‌లో కలుసుకున్న టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కొద్దిసేపు చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ పదేళ్ల గడువు ముగిసిన నేపథ్యంలో విభజనకు సంబంధించి పలు పెండింగ్ అంశాలను ఆయన గవర్నర్ దృష్టికి తెచ్చినట్లు సమాచారం. ఎన్డీఏ పక్ష నేతల సమావేశం అనంతరం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కూడా ఆయన నివాసంలో చంద్రబాబు కలిశారు. ఎన్డీఏ పక్ష భేటీలో ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ చంద్రబాబు లేఖను అందజేశారు. తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని మోదీని ఈ సందర్భంగా చంద్రబాబు ఆహ్వానించినట్లు తెలిసింది. టీడీపీ మద్దతు కీలకంగా మారిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంలో ఆరు మంత్రి పదవులతోపాటు స్పీకర్ పదవిని కూడా చంద్రబాబు కోరినట్లు జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అనంతరం విజయవాడ వెళ్లేందుకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న చంద్రబాబు అక్కడ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో కొద్దిసేపు సమావేశమయ్యారు.

12న చంద్రబాబు ప్రమాణ స్వీకారం!

సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జూన్ 12వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. తొలుత 9వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించినా ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారోత్సవం నేపథ్యంలో ముహూర్తాన్ని మార్చినట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో బహిరంగ సభ నిర్వహించి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

మంత్రుల రేసులో..

- ఆశావహుల జాబితాపై చంద్రబాబు ప్రాథమిక కసరత్తు
- పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవిపై అస్పష్టత
- విపక్షంగా సభలో అడుగు పెట్టి ప్రభుత్వంలో చేరతామంటున్న జనసేన అధ్యక్షుడు
- ఒకేసారి రెండు పాత్రలు పోషించడం సాంకేతికంగా ఎలా సాధ్యం?



సాక్షి, అమరావతి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే అంశంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కూటమి నుంచి 164 మంది ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో మంత్రి పదవులకు భారీ డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే కొందరికి మంత్రి పదవులు ఇస్తామని హామీ ఇవ్వడం, చాలామంది సీనియర్లు గెలుపొందడం, బీజేపీ, జనసేనకు అవకాశం ఇవ్వాల్సి నందున మంత్రివర్గ కూర్పు కత్తిమీద సాములా మారనుంది. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కి ఉప ముఖ్యమంత్రి పదవి లభిస్తుందని ఎన్నికలకు ముందు నుంచే ప్రచారం సాగుతుండగా బుధవారం పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ప్రధాన ప్రతిపక్షంగా అసెంబ్లీలోకి అడుగుపెట్టబోతున్నట్లు ఆయన ప్రకటించడం గమనార్హం. మరోవైపు ప్రభుత్వంలోనూ భాగస్వాములుగా ఉంటామని చెప్పుకొచ్చారు. అయితే ఈ రెండు ఎలా సాధ్యమనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా ఉండాలని నిర్ణయించుకుంటే మంత్రివర్గంలో జనసేన చేరడం కుదరదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ పవన్ కల్యాణ్ ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉంటూ తన పార్టీకి చెందిన వారికి మంత్రి పదవులు ఇప్పించాలనుకున్నా సాంకేతికంగా అది సాధ్యం కాదనే వాదన వినిపిస్తోంది. దీంతో ఎలా ముందుకు వెళతారనే అంశం ఆసక్తికరంగా మారింది. జనసేన మంత్రివర్గంలో చేరితే నాదెండ్ల మనోహర్, కొణతాల రామకృష్ణ, కందుల దుర్గేష్, బొలిశెట్టి శ్రీనివాస్‌కు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉండాలనే విషయంపై వెనక్కి తగ్గితే పవన్ కళ్యాణ్ ఉప ముఖ్య మంత్రి పదవి తీసుకునే అవకాశం ఉంది. ఇక బీజేపీ నుంచి అసెంబ్లీకి గెలిచిన వారిలో చంద్రబాబుకు అత్యంత సన్నిహితులైన సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. సత్యకుమార్, విష్ణుకుమార్‌రాజుకు కూడా అవకాశం దక్కవచ్చని చెబుతున్నారు.

పాతవారికే పెద్దపీట

టీడీపీలో మంత్రి పదవుల ఆశావహుల జాబితా చాంతాడంత ఉంది. 135మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీ నుంచి గెలుపొందడంతో ఎవరికి అవకాశం దక్కుతుందోననే చర్చ జరుగుతోంది. సామాజిక సమీకరణలు, సీనియారిటీ ప్రాతిపదికన పలువురు నేతలు తమకు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని గట్టిగా నమ్ముతున్నారు. చంద్రబాబు ఇప్పటికే దీనిపై ప్రాథమికంగా కొంత కసరత్తు చేసినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. నారా లోకేష్, పొంగూరు నారాయణ, అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, ధూళిపాళ్ల నరేంద్రకు కచ్చితంగా మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలవారీగా ఆశావహుల జాబితా

శ్రీకాకుళం: కింజరపు అచ్చెన్నాయుడు, కూన రవికుమార్, బెందాళం అశోక్
విజయనగరం: కళా వెంకట్రావు, అదితి గజపతిరాజు
విశాఖపట్నం: గంటా శ్రీనివాసరావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, వంగలపూడి అనిత
తూర్పు గోదావరి: జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్యచౌదరి
పశ్చిమ గోదావరి: నిమ్మల రామానాయుడు, చింతమనేని ప్రభాకర్, పితాని సత్యనారాయణ, కనుమూరి రఘురామకృష్ణరాజు
కృష్ణా: కొల్లు రవీంద్ర, బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, వసంత కృష్ణప్రసాద్, కేపీ సారథి
గుంటూరు: నారా లోకేష్, ధూళిపాళ్ల నరేంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు
ప్రకాశం: దామచర్ల జనార్దన్, గొట్టిపాటి రవికుమార్
నెల్లూరు: పి.నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
కర్నూలు: కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, ఎన్ఎండీ ఫరూఖ్
అనంతపురం: పయ్యావుల కేశవ్, పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు
చిత్తూరు: పులివర్తి నాని, అమర్‌నాథ్‌రెడ్డి, బొజ్జల సుధీర్
కడప: రెడ్డప్పగారి మాధవి, వరదరాజులరెడ్డి

నా నడక జగన్‌తోనే

- పేదలకు ఎంతో మేలుచేసిన వైఎస్ జగన్‌ను ప్రజలు ఓడించడం బాధగా ఉంది
- సవాల్ మేరకు నా పేరును మార్చుకునేందుకు దరఖాస్తు చేసుకున్నా
- కాపు ఉద్యమ నాయకుడు, వైఎస్సార్‌సీపీ నేత ముద్రగడ పద్మనాభం



కిర్లంపూడి: 'కోట్లాది రూపాయలు అందజేసి పేద వారికి ఆక్సిజన్ ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఓడించడం బాధగా ఉంది. నా నడక వైఎస్ జగన్‌తోనే. ఆయన వెనకాలే నేను నడుస్తా' అని కాపు ఉద్యమ నాయకుడు, వైఎస్సార్‌సీపీ నేత ముద్రగడ పద్మనాభం చెప్పారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటమి రావడం చాలా బాధాకరం. పేదలకు కోట్లాది రూపాయలతో సంక్షేమ పథకాలు అందజేశారు. అయినా ఆయనను ఓడించడం బాధగా ఉంది. దేశంలో ఏ ముఖ్యమంత్రీ కూడా ఈ స్థాయిలో సంక్షేమ పథకాల అమలుకు సాహసం చేయలేదు. కానీ, ప్రజలు ఎందుకు ఓడించారనేదే నా ప్రశ్న? సంక్షేమం కన్నా అభివృద్ధి మీద ఆసక్తి చూపించారా? లేకపోతే ఎదుటి పార్టీ వాళ్ల ప్రకటించిన సంక్షేమ పథకాలకు మొగ్గు చూపారా? రాబోయే ఏ ముఖ్యమంత్రి కూడా సంక్షేమ పథకాల జోలికి వెళ్లకుండా ప్రజలు ఇలా చేశారనుకుంటున్నా. ప్రజల కోసమే నిరంతరం కష్టపడిన జగన్ మోహన్‌రెడ్డిని గౌరవించుకోలేకపోవడం బాధగా ఉంది. పిఠాపురంలో పవన్‌కల్యాణ్‌ను ఓడించకపోతే నా పేరు పద్మనాభంరెడ్డిగా మార్చుకుంటానని గతంలో సవాల్ చేశా. ఆ మాటకు కట్టుబడి పేరు మార్పు కోసం దరఖాస్తు చేస్తున్నా. గెజిట్ పబ్లికేషన్‌లో మార్పుతో కూడిన పేరు చేర్చిన తర్వాత మీడియా సమావేశం పెట్టి ప్రకటిస్తా. నేను మాట్లాడితే చాలు.. ఉప్మా పద్మనాభం అంటూ అవమానించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మా ఇంటికి వచ్చిన వారికి ఉప్మా, కాఫీ ఇవ్వడం మీకు చీప్‌గా ఉందా? మా తాత, తండ్రి నుంచి కూడా మా ఇంటికి ఎవరు వచ్చినా మర్యాద చేయడం అలవాటు. అదేదో నేరమన్నట్లు మీరంతా భూతద్దంలో చూపిస్తున్నారు. మీ ఇళ్లకు ఎవరైనా వస్తే వారికి మర్యాద చేయరా?' అని ముద్రగడ ప్రశ్నించారు. ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి నేతలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



శ్రీధర్ (ఫైల్)

మిడ్జిల్: మండలంలోని బోయినపల్లికి చెందిన బీర్ల శ్రీధర్ (30) విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు శ్రీధర్ తన పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వైరు సరిచేస్తుండగా షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సంతోష ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆనంద్, విద్యుత్ ఏఈ జ్ఞానసుందర్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడికి భార్యతో పాటుగా ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

చెట్టుకు కారు ఢీకొని మహిళ..

వంగూరు: మండలంలోని కొండారెడ్డిపల్లి గేట్ సమీపంలో శ్రీశైలం –హైదరాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందింది. శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు చెట్టుకు ఢీకొట్టగా, హైదరాబాద్ చెందిన పద్మ(45) మృతిచెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడ్డవారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో క్లీనర్ దుర్మరణం

జడ్చర్ల: ముందు వెళ్తున్న వాహనాన్ని వెనుక నుంచి అతి వేగంగా ఓ కంటెయినర్ ఢీకొట్టడంతో క్లీనర్ అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న ఓ కంటెయినర్ మండలంలోని చిట్టిబోయిన్‌పల్లి శివారులో ముందు వెళ్తున్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కంటెయినర్‌లో ఉన్న క్లీనర్ రంజిత్‌సింగ్(30) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. డ్రైవర్ గజేంద్రసింగ్ తీవ్రంగా గాయపడడంతో అంబులెన్స్‌లో జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవాడుగా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన కంటెయినర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రియుడితో కలిసి భర్తపై భార్య హత్యాయత్నం

- ప్రైవేట్ పాఠశాల యజమాని హత్యాయత్నం కేసు ఛేదన
- నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

పెబ్బేరు రూరల్: వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసేందుకు యత్నించిన ఘటన పెబ్బేరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల యజమాని రాజేందర్‌గౌడ్‌పై ఈ నెల 2న హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ బుధవారం తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి పాఠశాలలో భార్య, ఇద్దరు పిల్లలతో రాజేందర్‌గౌడ్ నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అతనిపై కత్తితో దాడి చేసి పారిపోయారు. వెంటనే భార్య ప్రత్యూష, కుటుంబ సభ్యులు అతనిని హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. కాగా కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మండలంలోని కంచిరావుపల్లికి చెందిన పాలెం మహేష్‌ను బుధవారం ఉదయం గ్రామంలో అదుపులోకి తీసుకుని విచారించారు. రాజేందర్‌గౌడ్‌ను హత్యచేసేందుకు అతని భార్య ప్రత్యూష, తాను ముందుగానే పథకం వేసినట్లు చెప్పాడు. మహేష్ ఆ పాఠశాలలో ఉద్యోగిగా పనిచేస్తున్న సమయంలో ప్రత్యూషతో సన్నిహిత సంబంధం భర్తకు తెలియడంతో వారిద్దరిని హెచ్చరించాడు. ఎలాగైన అడ్డు తొలగించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. భర్త పడుకున్న తర్వాత విషయం ప్రియుడికి చెప్పి తలుపు తీసి పెట్టడంతో పాఠశాల వెనుక వైపు నుంచి గోడ దూకి లోపలికి మహేష్ వచ్చాడు. కత్తితో పడుకున్న రాజేందర్‌గౌడ్‌ను మెడపై విచక్షణారహితంగా దాడి చేసి చనిపోయాడని అనుకుని అక్కడి నుంచి పారిపోయాడు. కొద్దిసేపటి తర్వాత రాజేందర్‌గౌడ్ తేరుకుని కూతురును లైట్ వేయమని చెప్పాడు. లైట్‌వేయగా రక్తపు మడుగులో పడి ఉండడంతో బయటకు వెళ్లి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు. ఇద్దరిని అరెస్టు చేసి ఫోన్, బైక్, కత్తి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాంబాబు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలకు నిప్పు

నారాయణపేట రూరల్: మద్యం మత్తులో గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాల తాళం పగలగొట్టి నిప్పు పెట్టిన ఘటన రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శేర్నపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉంది. గదులు సరిపోక రెండు చోట్ల పాఠశాల నిర్వహణ జరుగుతుంది. అయితే గ్రామ ప్రారంభంలోనే రోడ్డుపై ఉన్న భవనంలో హెచ్ఎం గది ఉంది. అయితే మన ఊరు – మన బడి కింద కాంపౌండ్ వాల్ నిర్మించి గేటు పెట్టకుండా వదిలి వేయడంతో రాత్రి వేళలో ఆకతాయిలు అక్కడికి వచ్చి మద్యం సేవిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి సైతం ముగ్గురు వ్యక్తులు అక్కడ తాగిన మత్తులో పాఠశాల హెచ్ఎం గది తాళం పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. పాత పుస్తకాలను కుప్పగా పోసి గదిలోనే నిప్పు పెట్టారు. దీంతో ఆగకుండా అక్కడే ఉన్న క్రికెట్ కిట్‌కు సంబంధించిన వస్తువులు సైతం అగ్గిలో వేశారు. గది బయట ఉన్న కరెంటు మీటర్‌ను రాయితో కొట్టడంతో పగిలిపోయింది. అదే గదిలోని రికార్డులు కలిగిన బీరువా ఉంది. ఈ నెల 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలను వచ్చిన హెచ్ఎం, టీచర్లు బీరువా తాళాలను అలాగే ఉంచి వెళ్లిపోయారు. ఆకతాయిలు బీరువా తెరిచి అందులోని కొన్ని పుస్తకాలను సైతం నిప్పు పెట్టగా విలువైన అడ్మిషన్ రిజిస్టర్, టీసీ బుక్ తదితర వాటి జోలికి పోలేదు. ఉదయం అటుగా వెళ్తున్న బాటసారులు గుర్తించి పోలీసులకు, పాఠశాల హెచ్ఎంకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీం ఆధారాల సేకరణ చేపట్టారు. ఈ ఘటనపై హెచ్ఎం వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పాఠశాల గదిలో అంటుకుపోతున్న పుస్తకాలు

ఉల్లి వ్యాపారం జోరు



అమ్మకానికి సిద్ధం చేసిన ఉల్లి బస్తాలు

- క్వింటాల్ గరిష్ట ధర రూ.2,600, కనిష్టగా రూ.2,400

దేవరకద్ర: స్థానిక మార్కెట్‌లో బుధవారం ఉల్లి వ్యాపారం జోరుగా సాగింది. ఇతర మార్కెట్‌లలో కొనుగోలు చేసిన ఉల్లిని వ్యాపారులు నేరుగా బస్తాలుగా విక్రయాలు సాగించారు. ప్రస్తుతం ఉల్లి సీజన్ తగ్గడంతో వ్యాపారులు ప్రత్యామ్నయంగా ఇతర మార్కెట్‌లకు వెళ్లి అక్కడ కొనుగోలు చేసిన ఉల్లిని దేవరకద్ర మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఇక్కడ 45 కేజీల ఉల్లి బస్తా ధర కనిష్టంగా రూ.1,200, గరిష్టంగా రూ.1,300 విక్రయించారు. ఈ మేరకు క్వింటాల్ ధర కనిష్టంగా రూ.2,400, గరిష్టంగా రూ.2,600 పలికింది. మార్కెట్‌లో అధికారికంగా ఉల్లి విక్రయాలు లేకున్నా బయట మాత్రం వ్యాపారం జోరుగా సాగింది.

గొంతుకు చీర చుట్టుకుని బాలిక మృతి



అనుషిత (ఫైల్)

చిన్నచింతకుంట: సరదాగా ఊయల ఊగుతూ చీర గొంతుకు చుట్టుకుని ఓ బాలిక మృతి చెందిన ఘటన మండలంలోని ఉంద్యాలలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గొల్ల కురుమన్న, శైలజ కూతురు అనుషిత(11) వారి ఇంటి ఆవరణలో చీరతో ఏర్పాటు చేసిన ఊయలలో ఊగుతుండగా, చీర గొంతుకు చుట్టుకుని అచేతనంగా పడిఉంది. కాసేపటికి బయటికి వచ్చిన తల్లి కూతురిని చూసి కంగారు పడుతూ గొంతుకు బిగుసుకున్న చీరను తొలగించింది. భర్త, కుటుంబ సభ్యుల సాయంతో అమరచింత ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారించారు.

సరళాసాగర్ జలాశయంలో మొసలి లభ్యం



మదనాపురం: మండలంలోని సరళాసాగర్ జలాశయంలో బుధవారం ఉదయం మత్స్యకారులకు మొసలి కనిపించింది. గ్రామానికి చెందిన చిరంజీవి, కొన్నూరు వాసు, కొత్తకోట బుడ్డన్న చేపలు పట్టేందుకు జలాశయంలోకి వెళ్లారు. అప్పటికే వలకు మొసలి తట్టుకొని ఉంది. గమనించి నీటిలోంచి ఒడ్డుకు తీసుకొచ్చారు. వెంటనే ఫారెస్ట్ అధికారి ప్రశాంత్‌రెడ్డికి సమాచారం అందించారు. అధికారుల బృందంచే చేరుకుని జూరాల తరలించారు.

మైసమ్మ అడవిలో ప్లాస్టిక్ నిషేధం



మైసమ్మ అడవిలో ర్యాలీలో వివిధ శాఖల అధికారులు

- డీఎఫ్ఓ సత్యనారాయణ

నవాబుపేట: ప్లాస్టిక్ ఉపయోగించటం మానేయాలని జిల్లా ఫారెస్ట్ అధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మైసమ్మ అడవిని ప్లాస్టిక్ రహితంగా చేయాలన్న సంకల్పాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా డీఆర్‌డీఓ నర్సింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌తో కలిసి మైసమ్మ అడవిలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పచ్చటి ప్రకృతి సిద్ధమైన అడవిని కాపాడుకోవాలంటే అంచలంచెలుగా ప్లాస్టిక్ రహితంగా తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజులు భక్తులు వస్తుండటంతో అడవిలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అడవిలో ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు తదితర వాటిని ఏరివేశారు. కార్యక్రమంలో దేవాలయ అధికారి మదనేశ్వర్‌రెడ్డి, అదనపు జిల్లా వైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, నవీన్‌చంద్ర తదితరులు ఉన్నారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం



అచ్చంపేటలో సర్జికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: నల్లమల ప్రాంతంలోని పేద ప్రజలకు సేవచేయడమే తన లక్ష్యమని, ఖరీదైన వైద్యాన్ని అచ్చంపేట ప్రాంతీయ ఆస్పత్రిలో ఉచితంగా అందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం అచ్చంపేటలోని ప్రాంతీయ ఆస్పత్రిలో స్థానిక వైద్యుల సాయంతో సర్జికల్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. 1,230 మంది రోగులు వివిధ శస్త్ర చికిత్సల నిమిత్తం పేర్లు నమోదు చేసుకోగా.. బుధవారం సుమారు 80 మందికి ఆపరేషన్లు చేశారు. స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వైద్యులు, సిబ్బంది సాయంతో గర్భసంచి, హెర్నియా, శరీరంలో వివిధ కణతులు తొలగించే ఆపరేషన్లు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా చూస్తామన్నారు. క్యాంపులో పేర్లు నమోదు చేసుకున్న ప్రతిఒక్కరికీ ఆపరేషన్లు చేస్తామన్నారు. పెద్ద సర్జరీలు ఉంటే హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు పంపించి సర్జరీ చేయిస్తామన్నారు. అచ్చంపేట ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్ఓ రమేష్ చంద్ర, సూపరింటెండెంట్ ప్రభు, డాక్టర్ మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లాలో ఆయుష్, యునానీ వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయుష్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా.హేమలత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను, ఆయుష్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా.హేమలత కలిసి ఆయుష్ డిస్పెన్సరీల నిర్వహణ, జిల్లా కేంద్రంలో పంచకర్మ ఏర్పాటు చేయడానికి తగిన స్థలం కేటాయింపుపై చర్చించారు. పంచకర్మ నిర్వహణకు జనరల్ ఆస్పత్రిలో అనువైన గదులు సూచిస్తే వాటిని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపినట్లు వెల్లడించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని యునాని డిస్పెన్సరీలో మందులు, రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డా.గోపాల్, డా.మంజుల, డా.షాభజ్ మాలిక్, ఫార్మసిస్టులు మురళి కష్ణ, దశరథ్, భాస్కర్, గోవింద్ పాల్గొన్నారు.



యునాని డిస్పెన్సరీలో తనిఖీలు నిర్వహిస్తున్న ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా.హేమలత